జాతీయోద్యమంలో... ఆంధ్ర కవులు!

ఆంగ్లేయుల వలస పాలనకు వ్యతిరేకంగా.. 1857లో మొదటి భారత స్వాతంత్ర్య పోరాటం జరిగింది. 1947,ఆగస్టు 15న బ్రిటిషర్ల పాలన నుంచి దేశానికి విముక్తి లభించింది. దాదాపు రెండు వందల ఏళ్ల పరాయి పాలనలో మగ్గిన భారత్.. తిరిగి స్వేచ్ఛా వాయువులను పీల్చుకుంది. దేశంలో పలు ప్రజా, సాహిత్య ఉద్యమాల కృషి ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించింది! స్వాతంత్ర్యోద్యమ సంగ్రామంలో స్ఫూర్తిని రగిల్చిన కవుల గురించి గ్రూప్-2 పరీక్షలో తరచూ రచయితల ప్రారంభ వాక్యాలను ఇచ్చి, గేయాన్ని ఎవరు రాసారు..? అని ప్రశ్నలు అడుగుతున్నారు. కొన్ని ముఖ్యమైన గేయాలను ఈ వ్యాసంలో పొందుపరిచాం. ఇవి అభ్యర్థులకు ఎంతో ఉపయుక్తం!!

స్వాతంత్ర్యోద్యమ కాలంలో.. కవులు, రచయితలు విశేషంగా స్పందించారు. ఆ కాలంలో ఆంధ్రదేశంలో గొప్ప సాహిత్యం వెల్లివిరిసింది. ప్రబోధ గేయాలు, పద్యాలు, పాటలు, వీరరస ప్రధాన స్ఫూర్తి గేయాలు పుట్టుకొచ్చాయి. వీరోచిత గేయాలు, బుర్ర కథలు... ప్రజలలో గొప్ప చైతన్యం తీసుకొచ్చాయి. గాంధీజీ ప్రారంభించిన సహాయ నిరాకరణోద్యమం, విదేశీ వస్తు బహిష్కరణ ఉద్యమ కాలంలో... జెండాపాటలు, రాట్నం పాటలు, మద్యపాన నిరసన గీతాలు, దేశభక్తి గీతాల ద్వారా... తెలుగు రచయితలు, ప్రజలలో చైతన్యం కలిగించారు. ఆంధ్రులలో జాతీయోద్యమ స్ఫూర్తిని రగిల్చారు.

జాతీయోద్యమ స్ఫూర్తితో:

ఉత్తర భారతదేశంలో ప్రేమ్‌చంద్.. బెంగాల్‌లో రవీంద్రనాథ్ ఠాగూర్, శరత్‌చంద్ర ఛటర్జీ, నజ్రుల్ ఇస్లాం.. తమిళంలో సుబ్రమణ్య భారతి.. మలయాళంలో శంకర్ కురూప్.. సంస్కృతంలో గణపతిముని.. తెలుగులో గరిమెళ్ల సత్యన్నారాయణ, ఉన్నవ లక్ష్మీనారాయణ, విశ్వనాథ సత్యన్నారాయణ, చిలకమర్తి లక్ష్మీ నరసింహం, దేవులపల్లి కృష్ణశాస్త్రి, మంగిపూడి వెంకట శర్మ,రాయప్రోలు సుబ్బారావు, కరుణ శ్రీ, కాళోజీ నారాయణరావు, త్రిపురనేని రామస్వామి చౌదరీ, జాషువా, దాశరథీ కృష్ణమాచార్య, వడ్డాది సీతారామాంజనేయులు, బసవరాజు అప్పారావు, నండూరి సుబ్బారావు, వేములపల్లి శ్రీకృష్ణ, గురజాడ అప్పారావు, వేదుల సత్యన్నారాయణ... తదితరులెందరో జాతీయోద్యమ స్ఫూర్తితో గొప్ప సాహిత్యాన్ని సృష్టించి.. ఆంధ్రజాతిని మేల్కొల్పారు.



భావకవి చక్రవర్తిగా పేరు గాంచిన బసవరాజు అప్పారావు... భారత స్వాతంత్ర్యోద్యమం సమయంలో గాంధీపై రాసిన గేయం ఆ రోజుల్లో ఆబాలగోపాలాన్ని ఆకర్షించింది. 'మా గాంధీ' శీర్షికతో రాసిన ఈ గేయంలో...!

1. 'కొల్లాయి గట్టితే నేమి మా గాంధీ,
   కోమట్టై పుట్టితేనేమి?.....అంటూ.. సాగిపోతుందీ గేయం. ఈ విధంగా గేయంలో మొదటి వాక్యాలనిచ్చి..
   ఈ గేయ రచయిత ఎవరు? అని ప్రశ్నిస్తారు.
2. అమరావతీ పట్టణమున బౌద్ధుల విశ్వ
   విద్యాలయములు స్థాపించునాడు,
   ఓరుగల్లున రాజవీర లాంఛనముగ,
   బలు శస్త్ర శాలలు నిలుపునాడు,
   విద్యానగర రాజ వీధుల గవితకు
   వెండి పందిళ్లు కప్పించునాడు,
   పొట్నూరికి సమీపమున నాంధ్ర సామ్రాజ్య
   దిగ్జయ స్తంభ మెత్తించునాడు!...
   అంటూ... సాగే ఈ గేయ రచయిత ఎవరు?
   జవాబు : రాయప్రోలు సుబ్బారావు
3. వేగి రాజుల సంవితతికి గరువంపు
   నడక నేర్పినది నన్నయ్య రచన
   తెనుగు భాషా పద్మమునకు జారని వన్నె
   బట్టించినది కవిబ్రహ్మ పలుకు
   కంచు ఢక్కల నోరు గట్టించి జయకేత
   నముల నెత్తినది శ్రీనాథు జిహ్వ
   ప్రతి లేని యవవర్గ పదవి వంకకు రహ....
   దారి దీసినది పోతన చరిత్ర.....
   ఈ విధంగా సాగుతుందీ కవిత....
   దీన్ని ఎవరు రచించారు?
   జవాబు : జాషువా
4. గోదావరీ పావనో దారనా! పూర
   మఖిల భారతము మా దన్న నాడు,
   తుంగ భద్రా సముత్తుంగ రావము తోడ

కవుల గానం శ్రుతి' గలయునాడు,
పెన్నానదీ సముత్పన్న కైరవ దళ
శ్రేణిలో తెన్గు వాసించునాడు
కృష్ణాతరంగ నిర్ణిద్ర గానము తోడ
శిల్పమ్ము తొలిపూజ సేయు నాడు.....అంటూ
'ఆంధ్ర పశసి' శీర్షికతో సాగే... ఈ గేయ రచయిత ఎవరు?
జవాబు : విశ్వనాథ సత్యన్నారాయణ

5. 'మేలుకో సుచరిత్ర మేలుకో భరత పుత్ర
మేలుకో చిరమిత్ర మేలుకో,
కాలాయముగ మన పాలన వేళాయె-
చాలు చాలు నిదుర మేలుకో
అనే గీతాన్ని ఎవరు రాసారు..?
జవాబు : మంగిపూడి వెంకటశర్మ

6. పరదేశీయులు తొలగండి
ఈ భారతదేశం మా దేశం
వినండి వినండి విశ్వ ప్రజలు
వీర భారత సందేశం..... అంటూ నినదించిన కవి ఎవరు?
జవాబు : వానమామలై వరదాచార్యులు

7. ''తెల్లవాడే వట్టి కల్ల వాడే
మన తల్లి దేశమంత కొల్లగొట్టి నాడే''..... అంటూ
బానిసత్వాన్ని నిరసించిన కవి ఎవరు?
జవాబు : మిక్కిలినేని భగవంతరావు

8. ''ఎంత చక్కని తల్లివే! రాణివే!
ఎల్ల భూములకు నీవు'' అంటూ... గానం చేసిన రచయిత ఎవరు?
జవాబు : కాటూరి వెంకటేశ్వరరావు

9. 'జయ జయ భారత జననీ, పావనీ
జయ జయ సకలానంద దాయిని
హిమాల యోన్నత సమాదర్శిని,
తమోదళన, విద్యా స్వరూపిణి....
అంటూ సాగుతుంది ఈ గేయం.. దీని రచయిత ఎవరు?
జవాబు : గురజాడ రాఘవశర్మ

10. రండు హైందవ శూరులార
కదలి రండోయ్ బాబు
రథము లాగండోయ్
స్వేచ్ఛ చచీ చిందులాడే పిచ్చి మానం
డోయ్..... అన్న గేయ రచయిత ఎవరు?
జవాబు : దామరాజు పుండరీకాక్షుడు

11. 'భరత ఖండంబు చక్కని పాడి యావు,
హిందువులు లేగదూడలై ఏడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుతున్నారు మూతులు బిగియగట్టి' అన్న పద్యాన్ని ఆశువుగా చెప్పింది ఎవరు?
జవాబు : చిలకమర్తి లక్ష్మీ నరసింహపంతులు
(1907లో బిపిన్ చంద్రపాల్ రాజమండ్రి వచ్చిన సందర్భంలో)

12. 'దేశమును ప్రేమించు మన్నా
మంచి యన్నది పెంచుమన్నా',... అనే
అభ్యుదయ గీతాన్ని
గురజాడ అప్పారావు గారు ఏ సంవత్సరంలో రాసారు?
జవాబు : 1910లో

13. 'ఏ దేశమేగినా ఎందు కాలిడినా
ఏ పీఠ మెక్కినా ఎవ్వరెదురైనా
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము'... అంటూ
స్ఫూర్తినిచ్చిన ఈ గీత రచయిత ఎవరు?
ఏ సంవత్సరంలో రాసారు?
జవాబు : రాయప్రోలు సుబ్బారావు. 1914లో

14. 'స్వరాజ్య గీతామతం' అనే పుస్తక జంటకవులు ఎవరు? ఏ సంవత్సరంలో ప్రచురించారు?
జవాబు : బాలకవి వడ్డాది సీతారామాంజనేయులు, పూడిపెద్ది కాశీవిశ్వనాథశాస్త్రి, 1921లో ప్రచురించారు.

15. 'జయ జయ ప్రియ భారత,
జనయిత్రీ దివ్య ధాత్రి
జయ జయ శత సహస్ర
నర నారీ హృదయ నేత్రీ' అనే జాతీయ గీత రచయిత ఎవరు?
జవాబు : దేవులపల్లి కృష్ణశాస్త్రి

16. 'వీర గంధము దెచ్చినారము
వీరు డెవ్వడో దెల్పుడీ
పూసిపోదుము, మెడను వైతుము
పూలదండలు భక్తితో'..... దేశభక్తులకు సవాలు విసిరిన ఈ కవి ఎవరు?
జవాబు : త్రిపురనేని రామస్వామి చౌదరి

17. ''ఉప్పు కొనండయ్యా, స్వరాజ్యపు
ఉప్పు కొనండయ్యా'....
ఉప్పు చట్టమును ధిక్కరించితే
తప్పక మనకు స్వరాజ్యము వచ్చును''.. అనే ఉప్పు సత్యాగ్రహ గీతాన్ని ఎవరు రాసారు?
జవాబు : బసవరాజు అప్పారావు

18. 'మా కొద్దీ తెల్ల దొరతనము- దేవ
మా కొద్దీ తెల్ల దొరతనము-
మా ప్రాణాలపై పొంచి- మానాలు హరియించె'.....
సహాయ నిరాకరణ ఉద్యమ కాలంలో రాసిన ఈ గేయ రచయిత ఎవరు?

జవాబు : గరిమెళ్ల సత్యన్నారాయణ

19. 'చీరాల-పేరాల వనవాసం' అనే పద్యకావ్య రచయిత ఎవరు? ఏ సంవత్సరంలో వెలువడింది?

జవాబు : పిశుపాటి నారాయణశాస్త్రి, 1922లో

20. ఎంకినాయుడు బావల ప్రణయాన్ని వివరించే ఎంకి పాటల రచయిత?

జవాబు : నండూరి సుబ్బారావు

21. ఆధునిక కాల్పనిక కవిత్వం పేరిట- 'నువ్వు ఎక్కదలచుకొన్న రైలు ఎప్పుడూ ఒక జీవితకాలం లేటు'
అంటూ.. 'త్వమేవాహం' రచయిత ఎవరు?

జవాబు : ఆరుద్ర